శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గజలక్ష్మీ అలంకారంలో శ్రీ రాజరాజేశ్వరి




నెల్లూరులోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## శ్రీలక్ష్మీదేవి అలంకారంలో రాజరాజేశ్వరి

**కోవూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. గురువారం ప్రాతఃకాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం సతీమణి నీరజమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, రుత్వికులు శేఖర్‌స్వామి, సతీష్‌స్వామి, భక్తులు ఉన్నారు.



## రాజరాజేశ్వరీ అలంకారంలో కామాక్షితాయి

**బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా కామాక్షితాయి రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. కార్యక్రమాలను ఆలయ చైర మ్‌న్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్ళ్ళుల గిరికృష్ణ, పర్యవేక్షించారు.



**నారాయణ హాస్పటల్ ఆద్వర్యంలో వైద్యశిబిరం**

జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో నారాయణహాస్పటల్ డాక్టర్లు వైద్యశిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు మెడికల్ సూపరెండెండ్ నారాయణ హాస్పటల్ డాక్టర్ కె. హరిప్రసాద్, డాక్టర్ హరీష్, తదితరులు వైద్యశిబిరంలో పాల్గొన్నారు.

## గజలక్ష్మీగా దేవిగా ఆథిలక్ష్మీ అమ్మవారు

**పెంచలకోన(రాపూరు), అక్టోబరు19ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న దశరా శరన్నవరాత్రోత్సవాలలో బాగంగా ఐదవ రోజైన గురువారం అమ్మవారుశ్రీ గజలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పాలు, పెరుగు తేనేనెయ్యి, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో స్నపన తరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణపూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజా, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తునభక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన వసతి, బోజన సౌకర్యాలను ఆలయసహాయక కమీషనర్ కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి నారాయణలు పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రధానార్చకులు గూండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.



**అంకాళ పరమేశ్వరీ దేవికి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం**



భక్తుల కోంగు బంగారంగా విరాజిల్లుతున్న రాపూరు మండలంలోని వేపినాపి గ్రామ దేవత శ్రీ అంకాళ పరమేశ్వరీదేవికి నిర్వహిస్తున్న శరన్నవంత్రోత్సవాలలో బాగంగా ఐదవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గాఅలంకారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజాలు, నూతన వస్త్రాల సమర్పణ, పూలంగిసేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం చేశారు. మద్యాహ్నం నాట్యాంజలీ కూచిపూడికళాక్షేత్రం వారిచే హస్యవల్లరి, మ్యాజిక్ షో మరియు డ్యాన్స్ షోలు నిర్వహించారు. సాయంత్రంఅమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాపకన్ను వేణుగోపాల రెడ్డి దంపతులు, పాపకన్ను మధుసూధన్ రెడ్డి దంపతులు, పాపకన్ను దయాకర్ రెడ్డిలు అమ్మవారి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## నరసింహకొండలో విశేష పూజలు

**నెల్లూరు రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండలో వేంచేసియున్న వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు సంతానలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారిని విశేషాలంకరణ పుణ్యాహవచనం, అభిషేకం, కుంభారాధన, పూర్ణహుతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయుకర్తలు కె. ఆదిలక్ష్మీ కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి వి. గిరికృష్ణ, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.





## సంతానలక్ష్మీ అలంకారంలో కామాక్షిదేవి

**సంగం అక్టోబర్ 19 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కామాక్షిదేవి అమ్మవారు సంతానలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కమీటి పర్యవేక్షించారు.

## మహాలక్ష్మీదేవి అలంకారంలోశ్రీ కలుగోళమ్మ



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత, అమ్మలగన్న అమ్మ శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అశ్వవాహన సేవ ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, ఆచారపు కర్తలు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ దోపిడికే అంకితం

**ముత్తుకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త** సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి దోపిడీకే అంకితమని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణంలో వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, స్థానిక నాయకులతో జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు సీఎం కావాలనే అంశంపై బహిరంగ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024లో వైసీపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా సరే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సింగిల్‌గా పోటీ చేయడం జరుగుతుందని, గతంలో వచ్చిన 151స్థానాలకు ఎక్కువగాను విజయధుందుబి మోగిస్తుందన్నారు. తప్పు చేసిన వారిని ఎవరినైనా సరే శిక్షించడం జరుగుతుందన్నారు. అందుకే చంద్రబాబునాయుడు జైల్లో ఉన్నారని, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ జనసేనకు ఓటు వేయకపోయినా సరే టిడిపికి ఓటు వేయమని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఆంధ్రరాష్ట్రం



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమమే అజెండా అని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లి చేసినా మట్టి రోడ్డు అనేది లేకుండా చేశామని, అలాగే నాన్ ఫిషర్‌మ్యాన్ ప్యాకేజీని అందరికీ పంపిణీ చేశామని, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వారి ప్రభుత్వ హయాంలో ఎస్టీలకు ఇచ్చిన నాన్ ఫిషర్‌మ్యాన్ ప్యాకేజీను కూడా దిగమింగారన్నారు. వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామాల్లోకి వెళ్లి మీ కుటుంబాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందాయి, ఎందుకు అందలేదు అనే అంశాలను వివరించి మళ్లీ జగన్మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసేందుకు సైనికుల్లా ముందుకు వెళ్లాలన్నారు. గ్రామాల్లో అక్కడక్కడా వైసీపీ జెండాను ఎగరవేసి వైసీపీ కార్యకర్తలుగా అనిపించుకోవాలన్నారు. ఆ జెండాలను ప్రతి కార్యకర్త తన ఇంటిపై కట్టి నేను వైసీపీ కార్యకర్తని అనే భావనతో ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో పగటి వేషగాల్లు ముందుకు వస్తారని వారి మాటలు పట్టించుకోవద్దని కాకాణి గోవర్ధన్‌రెడ్డిని, ఒక మంత్రిగా కాకుండా తన ఇంట్లోని బిడ్డగా చూడాలని ఆయన అన్నారు. సోమిరెడ్డి నియోజవర్గంలో నాలుగుసార్లు ఓడిపోయినా ఇంట్లో కూర్చుని విశ్రాంతి తీసుకోకుండా మాపై అవాక్కులు, చవాక్కులు మాట్లాడటం ఆయన విజ్ఞతికే వదిలేస్తామన్నారు. అవసరమైతే గృహసారధులు, కన్వీనర్లతో పర్యటించిన తర్వాత అక్కడే బస చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు కల్పనా లతారెడ్డి, మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఈదురు రామ్మోహన్‌రెడ్డి, మునుకూరు రవికుమార్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆలపాక సీనయ్య, విజయ్, లక్ష్మీ, కృష్ణవేణి, హారిక, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో 18090 లబ్ధిదారులకు జగనన్న చేదోడు

**నెల్లూరు అర్బన్, అక్టోబర్19, ప్రభాతవార్త** పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారని జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి గురువారం జగనన్న చేదోడు పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో బటన్ నొక్కి నగదు జమ చేయగా నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణమ్మ, మేయర్ స్రవంతి తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు. లబ్ధిదారులైన రజకులు, నాయిబ్రాహ్మణులు, టైలర్లకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కుల, మత, వర్గాలకు, పార్టీలకు అతీతంగా



ముఖ్యమంత్రి పథకాలు అందజేస్తున్నారన్నారు. సమాజానికి వెన్నెముక అయిన బీసీలు మిగిలిన వారితో సమానంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగనన్న చేదోడు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాదికి రూ. 10వేల రూపాయల చొప్పున గత నాలుగు సంవత్సరాలలో లక్షలాది మంది రజకులు, నాయిబ్రాహ్మణులు, టైలర్లకు 1252కోట్లు లబ్ధి చేకూర్చారని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ 18090మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10వేల చొప్పున 18.09కోట్లు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. పేద వర్గాలు వడ్డీల భారిన పడకుండా ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

**నాలుగు విడతల్లో మొత్తం రూ 69.18కోట్లు........**

మొదటి విడతలో రూ. 16.01 కోట్లు, 2వ విడతలో రూ. 16.01కోట్లు, 3వ విడతలో 18.52కోట్లు, 4వ విడతలో 18.09కోట్లు మొత్తం నాలుగు విడతల్లో రూ. 69.18కోట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జంగం కార్పొరేషన్ చైర్‌పర్సన్ ప్రసన్న, సంచార జాతుల చైర్‌పర్సన్ ఆసిఫా, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిర్మలాదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటయ్య పాల్గొన్నారు.

## స్కానింగు సెంటర్ల తనిఖీలు



**నెల్లూరు అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** రిజిస్టర్, రెన్యువల్‌లు చేసుకున్న స్కానింగు సెంటర్లను డాక్టర్ షేక్ ఖాదర్‌వలి, డాక్టర్ ఎం రమేష్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలు నగరంలో తనిఖీలు నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణ్, డీఎంహెచ్‌ఓ ఎం పెంచలయ్య ఆదేశాల మేరకు పిసీ, పిఎన్‌డిటీ ద్వారా నమోదు చేసుకున్న సెంటర్లను తనిఖీలు చేయమని ఆదేశాలు ఇవ్వడంతో నమోదు చేసుకున్న అన్ని సెంటర్లను వైద్యశాధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అరవింద్ కిడ్నీ సెంటర్, ఆదిత్య ఆసుపత్రి, ఉమా న్యూరో సెంటర్, ఎస్వీ స్కానింగు సెంటర్, లక్ష్మీ స్కానింగు సెంటర్, సాయిచందన ఆసుపత్రి, వసుమతి ఆసుపత్రి, వెంకటేశ్వర సిటీ స్కాన్, వెంకటరమణ ఆసుపత్రి, సరస్వతి స్కాన్, సాయిపథం స్కాన్ సెంటర్లను రమేష్ బృందం తనిఖీ చేశారు. స్కాన్ సెంటర్లు అనుమతి కొరకు సమర్పించిన దరఖాస్తులను విద్యార్హతలను, స్కాన్ మిషన్‌ల వివరములు, వారు నిర్వహిస్తున్న రిజిస్టర్లు, నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి ఇన్స్‌పెక్షల రిపోర్టులను తదుపరి చర్యల కొరకుపై అధికారులకు సమర్పించారు. ఈ బృందంలో సభ్యులు డెమో బి శ్రీనివాసులు, కె కనకరత్నం, డిప్యూటీ డెమో ఐ శ్రీనివాసరావు, ఎన్‌జీఓ కె కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని విస్మరించిన వైసీపీ

**నెల్లూరు అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా ఈ నాలుగు న్నరేళ్ళలో వ్యవసాయరంగాన్ని పూర్తిగా విస్మరించడంతో




రాష్ట్రవ్యాప్తంగా వరిసాగు పూర్తిగా దెబ్బతినడంతో, రైతులకు దిక్కుతోచని పరిస్థితుల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు ధర్నా, రాస్తారోకోలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సురేష్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావలేమితో రాష్ట్ర రైతాంగం దుర్భిక్షాన్ని ఎదుర్కుంటున్నా ఈ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోవడం దీనిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రమన్నారు. ఈ ఏడాది వర్షాలు పడవని ఒక పక్క వాతావరణ శాఖవారు సగటు వర్షపాతం నమోదు అవుతుందని చెపుతున్నా అటు ప్రభుత్వం, అగ్రికల్చర్, ఇటు నీటిపారుదల శాఖ అధికారులు కాని, ఏ మాత్రం ముందు చూపులేకుండా ప్రత్యామ్నాయ పంటలను కూడా ప్రోత్సాహించకుండా రైతులను నట్టేటముంచేశారని సన్నపురెడ్డి ఆరోపించారు. వరినాట్లు వేసుకుని పంట కొచ్చే సమయంలో కరంటు కోతలు విధించడంతో, ఆ పంటను పశువులకు మేతగా వదిలేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాయలసీమలో కరువు తాండివిస్తోందని, కృష్ణా, గోదావరి డెల్టాల్లో 9లక్షల ఎకరాల్లో సాగు చేస్తారని, ప్రస్తుతం కనీసం 50లక్షల ఎకరాలు సాగుకాలేదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ తప్పిదమేనని సురేష్‌రెడ్డి మండిపడ్డారు. రాయలసీమ జిల్లాల్లో వేరుశనగ, ఆయుదం, కంది మొత్తం ఎండిపోయిందని వివరించారు. ఇలాంటి కరువు పరిస్థితుల్లో గత ప్రభుత్వాలు అనేక రకాలుగా సేవ్‌ది క్రాప్ పేరుతో రైతులకి సకాలంలో కరంటు అందించడం, అవసరమైన చోట మోటారు అందచేయడమే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ కూడా ఏర్పాటు చేశాయన్నారు. నేడు కరువు పరిస్థితులు ఉన్నాయని కాని, పంటలు ఎండిపోతున్నాయని చెపితే అదే పెద్ద నేరమైనట్టు వైసీపీ పెద్దలు రైతులను అరెస్టుల చేయిస్తూ, అక్రమ కేసులను కూడా బనాయిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఈ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉండేదని సకాలంలో వరిసాగుకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ కోతలు లేకుండా అందించేవారన్నారు. ఇప్పుడు మిగులుపోయి ఎన్నికలకు ముందు చెప్పిన నిరంతరాయ కరంటు కూడా లేకుండా కనీసం వ్యవసాయానికి 7గంటలు కూడా కరంటు అందించడం లేదని ఆరోపించారు. రాయలసీమ ప్రాంతాల్లోని అనంతపురం వాసులు సాగుకి నీరు, కరంటు అందక, అక్కడ రైతాంగం వ్యవసాయానికి స్వస్తి చెప్పి జీవనభృతి కోసం ఇప్పటికే హైదరాబాదు, బెంగుళూరులకి వేలాదిమంది వలసలు వెళుతున్నారని సన్నపురెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కరువు పరిస్థితులపై సమీక్ష చేయకపోవడమే కాకుండా, రైతులను ఆదుకునేందుకు ప్రత్యక్ష కార్యాచరణను రూపొందించకపోవడం సిగ్గుచేటన్నారు. 20 జిల్లాల్లో కరువు దుర్భిక్ష పరిస్థితులు రైతాంగం ఎదుర్కుంటుందన్నారు. నమామి గంగే రాష్ట్ర ప్రముఖ్ మిదతల రమేష్, గడ్డం విజయకుమార్, యర్రబోలు రాజేష్, యశ్వంత్‌సింగ్, ముక్కు రాధాకృష్ణగౌడ్, గుత్తా అశోక్‌నాయుడు, యాకసిరి ఫణిరాజు, గుడిపాటి నరసింహులునాయుడు, వినయ్‌నారాయణ, కుడుముల గిరికుమార్‌గౌడ్, దాసరి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదానీ వరల్డ్ స్కూల్లో ముగిసిన అండర్-19 ఫుట్‌బాల్ టోర్నమెంట్




**ముత్తుకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త** కృష్ణపట్నం పోర్టులో గల ఆదాని వరల్డ్ స్కూల్ వేదికగా నిర్వహించిన సిబియస్‌ఈ క్లస్టర్7 ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ సభకి ముఖ్య అతిధులుగా పోర్టు హెచ్‌ఆర్ గణేష్‌శర్మ, జిందాల్ పవర్‌ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ హెడ్ విల్సన్, పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, సీసీఎమ్ హెడ్ రామానంద్ యాదవ్, విచ్చేసి గెలుపొందిన జట్లకు ట్రోఫీలను అందజేసి అభినందనలు తెలిపారు. ఆదాని వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ సిరియాల సత్యనారాయణ మాట్లాడుతూ 4రోజులపాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 62పాఠశాలలు నుంచి 1000కి పైగా విద్యార్థులు పాల్గొని క్రీడా స్ఫూర్తితో చక్కటి ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ పోటీలో నేవీ చిల్డ్రన్ స్కూల్ విశాఖపట్నం పాఠశాల ప్రథమ స్థానంలోనూ, శ్రీ సత్యసాయి గురుకుల్ రాజమండ్రి ద్వితీయస్థానంలోనూ, ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఆర్కేపురం, తృతీయ స్థానంలో నిలిచాయి. నాలుగవ స్థానంలో సేంట్ మైకిల్స్ హైదరాబాద్ అని తెలియజేశారు. అలాగే నేవీ చిల్డ్రన్ స్కూల్ పాఠశాలకు చెందిన భవేష్ అనే విద్యార్థికి బెస్ట్ గోల్ కీపర్ అవార్డును సొంతం చేసుకోగా, సత్యసాయి గురుకుల్ పాఠశాలకు చెందిన సునీల్‌కు బెస్ట్ గోల్ స్కోరర్ అవార్డు దక్కింది. అవార్డుల ప్రధానోత్సవం అనంతరం సిబియస్‌సి వారిచే ఈ టోర్నమెంట్‌కి అబ్జర్వర్‌గా నియమించబడిన సిహెచ్ మధు మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో అన్ని రకాల సదుపాయాలు మరియు వసతులు కల్పించి విజయవంతంగా ఈ టోర్నమెంట్ నిర్వహించిన ఆదానీ వరల్డ్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా వివిధ రకాల పాఠశాలల కోచ్‌లు పాల్గొన్నారు.

## 21న పోలీసు అమరవీరుల దినోత్సవం

**నెల్లూరు క్రైమ్, అక్టోబర్19, ప్రభాతవార్త** ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీసు విధులు నిర్వహిస్తూ మృతి చెందిన అమరవీరులకు చిహ్నంగా పోలీసు శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుతారు. నెల్లూరు జిల్లాలో 2022 సంవత్సరం అక్టోబర్ నుండి 2023 సంవత్సరం సెప్టెంబరు 30వ తేదీ వరకు 18 మంది పోలీసు సిబ్బంది మృతి చెందినట్లు జిల్లా పోలీసు శాఖ పేర్కొంది. మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఇప్పటికే అన్ని విధాల చేయూతనిస్తూ వారికి ఎటువంటి అవసరం వచ్చిన మేమున్నామంటూ ముందు నిలుస్తుంది పోలీసు శాఖ. 24 గంటలు సెలవు దినం అనేది లేకుండా పనిచేస్తున్న ఏకైక ఉద్యోగం ఏమైనా ఉంది అంటే అది కేవలం పోలీసు ఉద్యోగం మాత్రమే. అందరికి సెలవులుంటాయి, పండుగలు ఉంటాయి కానీ పోలీసు ఉద్యోగులకు మాత్రం సెలవులైన పండగలు అయినా విధులు మాత్రం తప్పవు. ప్రజల భద్రతే తమ భద్రతగా తమ రక్షణగా ప్రజల కోసమే పోలీస్ అన్నట్లుగా పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తారు.

ఎన్నికలొచ్చినా వరదలు వచ్చినా ముందు నిలబడేది ఏకైక ఉద్యోగులు ఎవరు అంటే అది కేవలం పోలీసు ఉద్యోగి అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కరోనా కష్టకాలంలో కూడా రెయిన్బోలు రోడ్లపై నిలబడి ప్రజల ఆరోగ్యం గురించి, భద్రత్త గురించి చాటి చెప్పిన వ్యక్తి పోలీసు శాఖ. ప్రజల కోసమే పోలీస్ అన్నట్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఆరోగ్యం బాగో లేకుండా మృతి చెందిన పోలీసు సిబ్బందికి ఘన నివాళులర్పించేందుకు ఇప్పటికే నెల్లూరు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అక్టోబర్ 21వ తేదీన నగరంలోని పోలీసు మైదానంలో మృతి చెందిన అమరవీరులకు చిహ్నంగా ఉన్నటువంటి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లా పోలీసు శాఖ పూర్తి చేసింది.

## ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్యం



**సీతారామపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త** : సీతారామపురం మండలంలోని బాలయ్యపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి సర్పంచ్ కల్లూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వ హించారు.అనంతరం వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందిస్తున్న మందులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడం,రోగులకు ఆరోగ్య పరీక్షలు చేయించేందుకు ఆరోగ్య శిబిరాలకు తీసుకోనిరావడం మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి,తహసిల్దారు ఎంవికె సుధాకర్‌రావు,ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు, డాక్టర్ స్వప్న, వైసిపినాయకులు సచివాలయ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, వాలింటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## మంగళకట్టలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్



**బుచ్చి అక్టోబర్ 19 ప్రభాత వార్త** : బుచ్చిరెడ్డిపాళెంలోని మంగళకట్టలో కౌన్సిలర్ మోర్ల జయంతి నేతృత్వంలో 10 లక్షలరూపాయాలతో సిమెంట్ రోడ్డు పనులకు చైర్మ పర్సన్‌మోర్ల సుప్రజ శంకుసా ్ధపన చేశారు. టెంకాయకొట్టి అభివృద్ధి పనులను ప్రారంభిం చారు.ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతు ఇటీవల ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంగళకట్టకు వచ్చినప్పుడు ఈప్రాంత ప్రజలు సిమెంట్‌రోడ్డు కావాలని కోరగా వెంటనే స్పందిచన ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 10 లక్షల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రెండో వవార్డు హరిజనవాడలో కూడా 10 లక్షల రూపాయాలతో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసి అనంతరం చైర్‌పర్సన్ సుప్రజ,కౌన్సిలర్ జయంతి ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మేనకూరు సీతారామిరెడ్డి ,మోర్ల మురళీ,మోర్ల భరత్‌కుమార్ ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి,బిట్రగుంట సురేష్,పలువురు ఉన్నారు.

## నిరుపేద గిరిజనులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

**కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త** : హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణ కావేరిగుంట గిరిజన కాలనీలోని నిరుపేద గిరిజనులకు గురువారం అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ కావలి పట్టణానికి చెందిన మాకు మంచి సుపరిచితులైన నల్లారి రామ్మూర్తి 11వ వర్ధంతి సందర్బంగా వారి కుమారులు నల్లారి మధుబాబు, నల్లారి గోపీచంద్ దాతృత్వంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని నల్లారి రామ్మూర్తి కుమారుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అంచిపాక హజరత్తయ్య, సభ్యులు షేక్ చాన్‌బాషా, జాగర్లమూడి సాయిశివ, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకు జగనే కావాలిపై అవగాహన 21న

**అనంతసాగరం,అక్టోబర్19,ప్రభాతవార్త :** ఆంధ్రకు జగనే కావాలి కార్యక్రమంపై అవగాహనా సదస్సును ఈనెల 21న నిర్వహించనున్నట్లు మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన అనంతసాగరంలోని నేషనల్ ఫంక్షన్‌హాల్లో ఉదయం 10గంటలకు ఈకార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులు , వైసిపి నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## కావలి షాదీమంజిల్ పూర్వ వైభవాన్ని చాటిచెబుదాం




**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** : కావలి పట్టణ వివేకానంద పార్కు వీధిలో వున్న కావలి షాదీ మంజిల్ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ముస్లింలందరూ పాటుపడాలని కావలి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పిలుపునిచ్చారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సొసైటీ అధ్యక్షులు ఎస్.కె.మస్తాన్, జనరల్ కార్యదర్శి సిరాజ్‌బాషా, ట్రజరర్ నజీర్‌బాషా, ఉపాధ్యక్షులు నజీర్‌బాషా, జాయింట్ కార్యదర్శులు జిలానీబాషా, దస్తగిరిబాషా, ఇసి సభ్యులు రఫీ అహ్మద్, జిలానీ, నిజామొహిద్దీన్, రఫి తదితర ముస్లిం పెద్దలు పాల్గొని మాట్లాడారు. ముస్లింల అభ్యున్నతి కోసం దాతల సహకారంతో రూపొందించిన షాదీమంజిల్ నేడు ఆలనాపాలనా లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని వారు వాపోయారు. దీంతో ఈ షాదీమంజిల్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెల 22వ తేది షాదీమంజిల్ ఆవరణలో ముస్లింల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి ముస్లిం లందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని అన్ని మసీదుల అధ్యక్షులు (ముతవల్లులు), కమిటీ సభ్యులు, ముస్లిం విద్యావంతులు, ఆలోచనాపరులు, ముస్లిం యువకులు ఈ సమావేశంలో పాల్గొని తమవంతు సహకారం అందించాలన్నారు. కావలి పట్టణంలో అధిక సంఖ్యలో ముస్లింలు వున్నారన్నారు. ఆర్థిక స్థోమత లేక, సొంత ఇళ్ల లేక ఎక్కువ మంది ముస్లింలు బాడుగ ఇళ్లల్లో నివసిస్తున్నారన్నారు. కొంతమందికి సొంత ఇల్లు వున్నప్పటికీ కార్యక్రమాలు జరుపుకోవాలంటే కష్టతరమన్నారు. కళ్యాణమండపాలకు వేలాది రూపాయలు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో దాతల సహకారంతో అందరికి అందుబాటులో పట్టణ నడిబొడ్డున వివేకానంద పార్కు పక్కన అన్ని హంగులతో షాదీమంజిల్‌ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. అయితే ఇటీవల ఈ షాదీమంజిల్ మూలనపడిందన్నారు. పట్టించుకునే నాథుడే కరవయ్యారన్నారు. ఇటువంటి పరిస్థితులలో షాదీమంజిల్ ముస్లింలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న ప్రణాళికతో ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ షాదీమంజిల్ ముస్లింలకే కాకుండా ఇతర కులస్తులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి పరిస్థితులలో అసాంఘిక కార్యకలాపాలకు అలవాలంగా మారి భవనం కళాహీనంగా కనిపిస్తూ రక్షణ లేని పరిస్థితులలో వుందన్నారు. ఈ భవన నిర్మాణం కోసం కృషి చేసిన వ్యవస్థాపకులలో ఎక్కువ మంది మృతి చెందారన్నారు. ఇప్పుడు కొంతమంది మాత్రమే వున్నారన్నారు. ఈ షాదీమంజిల్ నిర్వహణ గాలికొదిలేయడంతో పూర్వవైభవం కోసం తపన పడుతున్నామన్నారు. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కావలి పట్టణ ముస్లింలపై వుందన్నారు. అందుచేత నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని ముస్లింలు తరలివచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

## అందరి భవితకోసం జగనన్న శ్రమిస్తున్నాడు



జలదంకి,అక్టోబర్19,ప్రభాతవార్తఃరాష్ట్ర బాగుకోసం,ప్రజల భవితకోసం మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అను నిత్యం శ్రమిస్తున్నాడని వై.సి.పి ఉద యగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొ న్నా డు.గురువారం జలదంకి మండలం తిమ్మసముద్రంగ్రామంలో సర్పంచ్ రావి ప్రసాద్‌నాయుడుతో కలసి గడ ప,గడపకు కార్యక్రమాన్ని చేపట్టా రు.ఈసందర్బంగ సచివాలయ భవ నాన్ని ప్రారంభించి,జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించారు.రోగులకు అందుతున్న సేవలను గూర్చి ఆరాతీశారు.ఓ.పిని పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు.ప్రతివక్కరు సురక్షను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం గడప,గడపకు తిరుగుతు మేకపాటి ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను గూర్చి వివరించారు.రాబోయే సాదారణ ఎన్నికల్లో మరోసారి అందరు జగనన్నకు తోడుగ వుండాల్సిన అవసరాన్నిగూర్చి తెలియజేశాడు.కరోనా సమయంలో ప్రజలు దిక్కుతోచని స్తితిలో వున్న సంద ర్బంలో సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలతో కోలుకోగలిగారిని అన్నారు.ఇలాంటివి ఎన్నో,ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు చేసి చూపించిన ధైర్యశాలని కితాబిచ్చాడు.అంతకుముందు గ్రామ పొలిమేర్లలో రాజగోపాలరెడ్డికి ప్రజలు పూలవర్షంనడుమ ఘన స్వాగతం పలికారు.అడుగడుగున తిలకం దిద్దుతు మహిళలు ఆయనకు బ్రహ్మరధం పట్టారు.దీనికి ముగ్దుడైన మేకపాటి సర్పంచ్ ప్రసాద్‌నాయుడు ఘనతను గూర్చి కొనియాడారు.డైనమిక్ లీడర్ అయిన మన ప్రసాద్‌కు అన్నివిదాలుగ సహాయ సహకారాలు అందించి పంచాయతీ అభివృద్ధికి తమవంతు సేవచేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి జట్.పి.టి.సి శివలీలమ్మ,ఎం.పి.టి.సి మేకల ధనమ్మ,సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి,నేతలుఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,ఎస్.వి శేషారెడ్డి,గుర్రం జగ్గయ్యానాయుడు,ఎరుకలరెడ్డి,గుమ్మిడి రమేష్,డాకా గోపాల్‌రెడ్డి,మస్తాన్‌రెడ్డి,తహసిల్‌దార్ పద్మావతి,ఎం.పి.డి.ఒ శ్రీధర్,అన్నిశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలపై తల్లడిల్లుతున్న జనం



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో విద్యుత్ చార్జీలు బాగా పెరిగిపోవడంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారని వామపక్ష పార్టీల నేతలు తెలిపారు. పెరిగిన చార్జీలను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కావలి ఏరియా వైద్యశాల వద్ద గురువారం ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా బ్యాలెట్ ద్వారా 205 మంది ఓట్లు పోల్ కాగా 204 మంది పెరిగిన చార్జీలను వ్యతిరేకిస్తూ ఓటు వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నేత కరవది భాస్కర్‌లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఎంత బాగుందో ఈ ప్రజా బ్యాలెట్ అద్దంపడుతోందన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వానికి చెంపపెట్టుగా మారిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత చాలా తీవ్రంగా కనపడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలపై వివిధ పద్దతులలో మోయలేని భారాన్ని ఈ ప్రభుత్వం మోపుతుందన్నారు. గతంలో విద్యుత్ చార్జీలు పెంచిన ప్రభుత్వాలు మనుగడ సాగించలేకపోయాయన్న విషయం తెలుసుకోవాలని హెచ్చరికలు చేశారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూర్చే పనిలో ముఖ్యమంత్రి నిమగ్నమయ్యారని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి మోడీ అడుగుజాడలలో నడుస్తూ కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలను ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోయినా జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం తూచతప్పకుండా అమలు చేస్తుందన్నారు.ఈ ప్రభుత్వంలో అనేక సార్లు కరెంటు చార్జీలు పెంచిందన్నారు. మరలా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నుంచి, రైతుల నుంచి దోపిడీ చేయాలని చూస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. పెంచిన కరెంటు చార్జీలు, అన్ని రకాల యూజర్ చార్జీలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన చార్జీలను తగ్గించేంత వరకు దశల వారీ పోరాటాలు చేపట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు కొప్పర్తి నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, దమ్ము దుర్గాబాబు, సిపియం నాయకులు పి.తిరుపాలు, జి.మధుసూదన్‌రావు, బోగిశెట్టి కృష్ణయ్య, వై.కృష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు వై.ఉదయ్, డివైఎఫ్ఐ నేతలు కె.చెన్నయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులకు కాకర్ల పెండ్లికానుక



**సీతారామపురం అక్టోబర్ 19 ప్రభాతవార్త** : సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి పంచాయితీలో ఏసి కాలనీనందు కొసినపోగు ఆదాం ,సునీతల కుమార్తె పావనిలకు కాకర్ల చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో పదివేల రూపాయాలు పెండ్లికానుకగా అందజేశారు. ఈ సందర్బంగా వధువు తల్లిదండ్రులకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్లకు సురేష్‌కి వారు అభినందనలు తెలియజేశారు. ఈకార్య క్ర మంలో ట్రస్టు కో ఆర్డినేటర్ సుమన్, ట్రస్టు సభ్యులు తిరుపతయ్య, పృధ్వీ, నాయకులు కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, బద్వేల్ రమణారెడ్డి,కలివెల నాగయ్య,చిట్టిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన



**వింజమూరు, అక్టోబర్19, ప్రభాతవార్త** : వింజమూరు మండలం శంఖవరం పంచాయతీ పరిధిలోని వెంకటాద్రి పాళెంకు చెందిన కొంతమంది గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 231,232లో నివేశ స్థలాలు మంజూరు చేశారని, అప్పట్లో విద్యుత్, తాగునీరు, నివసించేందుకు అనుకూల పరిస్థితులు లేకపో వడంతో ఇంటి నిర్మాణాలు చేపట్టలేదని , గతంలో అదే సర్వే నెంబర్‌లో కొంతమంది జెసిబితో ఆప్రాం తంలో చదును చేస్తున్న సమయంలో ఆందోళన చేపట్టి తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్ళామని, పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. గ్రామానికి చెందిన బత్తుల మంగమ్మ, భూదేవమ్మలు నివేశ స్థలాల్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని అప్పట్లో తహసిల్దార్ వారిని అడ్డుకొని ఈ స్థలాల్లోకి మీరు ప్రవేశించరాదని అక్రమంగా ప్రవేశిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారన్నారు. కొన్ని సంవత్సరాలతర్వాత అడంగల్‌లో భూదేవమ్మ, మంగమ్మలు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. కానీ ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మళ్ళీ తహసిల్దార్‌వద్దకు వచ్చి ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి పట్టాలు మంజూరు చేయలేదని వారు నకిలీ పట్టాలు తయారు చేసుకొని ఉంటారని చెప్పడంతో తహసిల్దార్ విచారణ చేస్తామని చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకొనకపోవడంతో తాము గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంకటాద్రిపాళెం భూములపై సమగ్ర విచారణ జరిపి తమకు ఇప్పించాలని వారు కోరారు. ఈ విషయమై ఆర్ ఐ శిరాజ్ మాట్లాడుతూ తహసిల్దార్ జిల్లా ఉన్నతాధికారులకు వద్దకు వెళ్ళారని, తహసిల్దార్ వచ్చిన వెంటనే సమస్యను తెలియజేస్తామన్నారు.

## వింజమూరుకు జన ఔషధి కేంద్రం మంజూరు



**వింజమూరు, అక్టోబర్19, ప్రభాతవార్త** : వింజమూరు ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలో జన ఔషధికేంద్రం త్వరలో ఏర్పాటు చేస్తామని కావలి డివిజన్ కోఆర్డినేటర్ తిరుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలో వింజమూరు మండలానికి ఈ కేంద్రం మంజూరైందన్నారు. ఔషధి కేంద్రానికి అవసరమైన గదులను పరిశీలించి ఏర్పాటు చేస్తారన్నారు. డివిజన్ పరిధిలో 3పెట్రోల్ బంక్‌లు మంజూరయ్యాయని, అందులో సీతారామపురం, సంగం మండలాల్లో ప్రారంభించామని, 3వ ది పడుగుపాడు సొసైటీపరిధిలోని ఇనమడుగులో పెట్రోల్‌బంక్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు సీజన్‌లో అవసరమైన ఎరువులు నిల్వ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రకృతి అనుకూలంగా లేనందున ఎరువులు కొద్దిమొత్తంలో నే ఎరువులు నిల్వలున్నాయని , త్వరలోనే రైతులకు అవసరమైన ఎరువులను అందిస్తామన్నారు. డివిజన్‌లోని 39సొసైటీల్లో ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. బంగారు నగల లోన్‌లను అతి తక్కువ వడ్డీకి అందిస్తున్నా మన్నారు. సొసైటీ కార్యాలయంలోని రికార్డులను కంప్యూటరైజ్డ్ జరుగుతున్నాయన్నారు. అనంతరం సొసైటీలోని రికార్డులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, సిఇఓ మేకల రమణయ్య, సిబ్బంది శ్రీనివాసులురెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్‌భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన జి.డి.డి.దివాకర్



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లెల ఉదయ్‌భాస్కర్ కుటుంబాన్ని పిఎబిసి ఛైర్మన్ జి.డి.డి.దివాకర్ పరామర్శించారు. ఇటీవల ఉదయ్‌భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న దివాకర్ గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దివాకర్ వెంట జోషి వున్నారు.

## పోలేరమ్మ తల్లి దీవెనలతో చంద్రబాబునాయుడు విడుదలౌతాడు

**జలదంకి, అక్టోబర్19, ప్రభాతవార్తః**ఏతప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాడ్ని రాజకీయ కక్షతో అక్రమ అరెస్ట్‌చేయించి 40రోజు లుగ అన్యాయంగ జగన్‌మోహన్‌రెడ్డి జైలులో పెట్టించాడు.ఆపోలేరమ్మతల్లి చల్లని దీవెనలతో మన చంద్రబాబునాయుడు విడుదలౌతాడని ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యుడు ఆశాభావం వ్యక్తంచేశాడు.జలదంకి మండలం జమ్మలపాళెంలో గురువారం పోలేరమ్మ తల్లికి చంద్రబాబునాయుడుకి మద్దతుగ పూజలు జరిగాయి .ఈప్రత్యేక పూజలలో బొల్లినేని పాల్గొని కొమ్మరికాయలు కొట్టారు.అమ్మవారినివేడుకున్నాడు.ప్రజలు మాజీ సి.ఎంకు మద్దతుగ ఎవరికి వారుగ స్వశ్చందంగ పూజలు నిర్వహిస్తూ బాసటగ నిలుస్తున్నారు.కరుణ,కటాక్షాలు చూపాలని మొక్కు కున్నా డు.అనంతరం 101 టెంకాయకొట్టి గ్రామస్తులు తమ మొక్కు తీర్చుకున్నారు.అంతకుముందు స్తానిక బస్టాండ్ సెంటర్‌నుంచి బొల్లినేనికి గ్రామ యువనేత మనోజ్‌యాద్ అద్వర్యంలో ఘనస్వాగతం పలి కారు.బాణాసంచాపేలుళ్ళు,బొల్లినేని జిందాబాద్ వంటినినాదాలతో యువత కదంతొక్కుతు యువత ఆయ నను గుడివద్దకు తీసుకువాచ్చరు.పెద్దసంఖ్యలో స్వశ్చందంగ తరలివచ్చిన మహిళలకు బొల్లినేని పార్టీ మేనిఫెస్టో ప్రతులను అందజేశారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అరాచకాలను ఒక్కొక్కటిగ వివరించారు.పార్టీనాయకులే లక్ష్యంగ అరెస్ట్‌ల పర్వం కొనసాగిస్తున్నాడని దీనిక తగిన మూల్యంచెల్లించుకొక తప్పదని అన్నారు.ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి,సీనియర్‌నేత వంటేరు జయచంద్రారెడ్డి,పూనూరు భాస్కర్‌రెడ్డి,జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య,కంచర్ల వినోద్‌నాయుడు,మబ్బు ప్రసాద్,జాజుల శివరామయ్య,తిరుమలరెడ్డి,ఏగూరిరఘు,పచ్చా పెంచల్‌నాయుడు,ఉన్నం రవి,కొండల్‌రావు తదితర నేతలు పాల్గొన్నారు.

## కలువాయి ఉపాధ్యాయునికి ప్రధాని ప్రశంసలు



**కలువాయి అక్టోబర్ 19 ప్రభాతవార్త** పరీక్షాపే చర్చ కార్యక్రమంలో విలువైన అభిప్రాయాలను తెలియజేసినందుకు కలువాయికి చెందిన ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్‌రెడ్డికి గురువారం ప్రధాని నరేంద్ర మోడీనుండి ప్రశంసలు అందాయి. విద్యార్థులలో పరీక్షలల పట్ల భయాన్ని,ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రధాని మోడీ ఈ ఏడాది జనవరి 27న పరీక్షాపే చర్చా కార్యక్రమాని న్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఏర్పాటు చేసి ప్రధానితో ఉపాధ్యాయుడు తన ఆలోచనలను పంచుకున్నారు. దీంతో ఆయనకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి నరేంద్రమోడి సంతకంతో కూడిన అభినందన పత్రం అందినట్లు ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన ప్రస్తుతం అనంతసాగరం మండలం చిలకలమర్రి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఆయనకు ప్రదాన ప్రశంసలు అందడంపట్ల ఉపాధ్యాయులు అభినందించారు.

## స్పెషలిస్టు డాక్టర్లచే ప్రజలకు వైద్యసేవలు



సంగం అక్టోబర్ 19 ప్రభాతవార్త స్వగ్రామానికే వచ్చి స్పెషలిస్టు డాక్టర్ల చేత ప్రభుత్వం వైద్య సేవలు అందించడం చాలా గొప్పవిషయమని తహసిల్దారు నాగరాజు,ఎంపిడిఒ గోపి, అన్నారు.సంగం హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో హెల్ప్‌డెస్కును,ప్రజల వద్ద నుండి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్న సందర్బంగా వారు మాట్లాడుతు గ్రామం మొత్తం వాలింటర్లు పూర్తి స్థాయిలో సర్వే చేసి అనారోగ్యవంతులను గుర్తించి వైద్యశిబిరానికి తీసుకొని వచ్చి వైద్యసేవలు అందించడం చాలా మంచి అవకాశం అని అన్నారు.అవసరమైన వారికి ఆరోగ్యశ్రీద్వారా కార్పోరేట్ వైద్యం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యపరీక్షల అనంతరం ప్రజలకు మందులు కూడా పంపిణీ చేశారు.

**అంగన్‌వాడీ కార్యకర్తల ఎగ్జిబిషన్** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ నేతృత్వంలో పోషకాహార ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు.బాలామృతం,పోషక బియ్యం అన్ని అధికారులచేత అందించారు. పోషకాహారాలతో తయారు చేసిన పదార్ధాలు రుచి చూసిన అధికారులు అంగన్‌వాడీ కార్యకర్తలను అభినందించారు.గర్బవతులకు వైద్యపరీక్షలు చేయించారు.అలాగే చిన్నపిల్లలకు కూడా వైద్యపరీక్షలు చేయించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులురెడ్డి,విఐపిఆర్‌డి రమేష్‌బాబు,పలువురు డాక్టర్లు, వైద్యసిబ్బంది, వైసిపి నాయకులు ,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతిని గండికొట్టిన జగన్ ప్రభుత్వం




**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళిత, గిరిజనులు అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో అణగదొక్కబడ్డారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. సామాజిక చైతన్య బస్సు యాత్ర పేరుతో దళిత, గిరిజనుల్ని మోసం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన దుయ్యబట్టారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దళిత, గిరిజనులను మోసం చేసేందుకు సామాజిక చైతన్య యాత్ర పేరుతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో ఈ బస్సు యాత్ర చేపట్టడం దుర్మార్గమని తెలిపారు. దళిత, గిరిజన కార్పొరేషన్లు రద్దు చేసి ఆ డబ్బులను ఇతర పథకాలకు మళ్లించుకున్నందుకా ఈ యాత్ర అని ఎద్దేవ చేశారు. షెడ్యూలు కులాల అభివృద్ధి సంస్థ 1500 కోట్ల రూపాయలు ఇస్తే ఒక్క ఆటో అయినా దళిత, గిరిజన యువకులకు ఇచ్చారా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు పాలనలో 50 ఇన్నోవాలు, వంద ఆటోలు, 50 ట్రాక్టర్లు, 20 జెసిబిలు, 10 వరికోత మిషన్లు దళిత, గిరిజనులకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అవి అన్ని రద్దు చేసి సామాజిక చైతన్య యాత్ర జరుపుతారా అని దుయ్యబట్టారు. 150 హాస్టళ్ళకు గాను 75 హాస్టళ్ల రద్దు చేసి దళిత, గిరిజనుల విద్యావ్యవస్థకు గండికొట్టారన్నారు. తెలంగాణాలో సంవత్సరానికి 110 రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్మిస్తుంటే ఆంధ్రాలో ఒక్క హాస్టల్ కూడా నిర్మించకుండా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. దళిత, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ యాత్రను ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో జరుగుమల్లి విజయరత్నం, జ్యోతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు, వెండి పతకాలతో మెరిసిన బాలికోన్నత పాఠశాల విద్యార్థులు



**వింజమూరు, అక్టోబర్19, ప్రభాతవార్త** : వింజమూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 14నుండి 17వ తేదీ వరకు తెనాలిలో జరిగిన జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి అండర్ 16 బాలికల విభాగంలో సి.హెచ్.తనుశ్రీ, ఎం.హానిక, కె.భవ్యశ్రీ బంగారు పతకాలు సాధించారని, జె.వెంకటవర్షిణి, జె.భవ్యశ్రీలు వెండి పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు ఎల్.వి.సీతారామయ్య తెలిపారు. విద్యార్థులు అద్భుత ప్రతిభకు వ్యాయామ ఉపాధ్యాయులు రజనీవిలాస్ ఎంతో కృషి చేశారన్నారు. విద్యార్థులు మరెన్నో పతకాలని సాధించాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు.

## రౌండ్ టేబుల్ సమావేశం



నెల్లూరు సిటీ,అక్టోబర్19,ప్రభాతవార్త గురువారం ఏపి టూరిజం హోటల్ నందు నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కమిటీ సభ్యుడు కొప్పాల రఘు రెండో సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ సమావేశంలో అన్ని వర్గాల ప్రముఖులు,మేధావులు ప్రజాస్వామ్యవాధులు,జర్నలిస్టులు, ఎన్జీవోలు,మహిళా సంఘాల విద్యార్థి సంఘాలు వివిధ పార్టీల ప్రతినిధులు న్యాయవాదులు సామాజిక సేవ ప్రముఖులతో వారివారి అభిప్రాయాలతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది.కొప్పాల రఘు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సామాజిక న్యాయం చేయడమే తన లక్ష్యమని ఈ సమావేశంలో తెలిపారు.

## అమ్మవారి గుడికి దాతల విరాళాలు పంపిణీ

**చేజర్ల, అక్టోబర్19, ప్రభాతవార్త** : మండలంలోని ఓబులాయపల్లి బిసి కాలనీలో నూతనంగా మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మిస్తున్నారు. మండలంలోని పలువురు దాతలు గురువారం విరాళాలు అందజేశారు. ఈసందర్భంగా జెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన బోయిళ్ళ జనార్ధన్-లక్ష్మీతేజ దంపతులు 50వేలురూపాయలు అందజేశారు. చేజర్ల మండలం తెలుగు యువత నాయకులు గడుపూడి సమన్‌చౌదరి, నల్లబోతు వెంకటేశ్వర్లు , ఆకుల శ్రీనివాసులురెడ్డి, సుబ్బారెడ్డి, మెట్టుకూరు కొండారెడ్డి, లెక్కల వెంగలరెడ్డి, నలబోతు శివచౌదరి ఆధ్వర్యంలో 21,116రూపాయల విరాళం ఇచ్చి మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకారం అందించారు. విరాళాలు అందజేసిన దాతలకు ఆ గ్రామానికి చెందిన కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వలేటివారిపాలెం అక్టోబరు 19,ప్రభాతవార్త మండలంలోని పోలినేనిపాలెం సమీపానగల 167బి జాతీయరహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దూబగుంట గ్రామానికి చెందిన ఇంటూరి మాల్యాద్రి(73) మృతిచెందాడు.మూడు చక్రాల ఆటోలో ప్రయాణిస్తుండా ఆటో అదుపుతప్పి పడిపోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు మృతుని కుమారుడు మహేంద్ర వలేటివారిపాలెం పోలీసులకు పిర్యాదు చేశారు.

## ఎట్టకేలకు లెవల్ క్రాసింగ్ గేటు వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కదలికలు

**బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త**



విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ 144వ లెవల్ క్రాసింగ్ గేటు వద్ద ఫ్లైవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించి నట్లయింది. నిత్యం గేటు మూతబడితే గంటల తరబడి ట్రాఫిక్ ఇబ్బందుల్లో చిక్కుకునే వాహనదారులకు ఈ వార్త కొంత ఉపశమనం కలిగించనున్నది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎల్సి గేట్ల స్థానాలలో అవసరమైన చోట్ల ఫ్లైవోవర్లు, ఆర్వోబి నిర్మాణాలు గతిశక్తి ప్రాజెక్టు కింద చేపట్టాలని నిర్ణయించడం తెలిసిందే. 2027 సంవత్సరం నాటికి ఈ నిర్మాణాలు అవసరమైన చోట్ల గుర్తించి పూర్తి చేయాలని రైల్వే శాఖ పట్టుదలతో వుంది. అందులో భాగంగా గురువారం బోగోలు 144 ఎల్సి గేటు స్థానంలో ఫ్లైవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందుకు సంబంధించిన ప్రత్యేకాధిరారి బాబురావు నేతృత్వంలో ఆర్అండ్బి, ఆర్డబ్ల్యుఎస్, ఇతర శాఖల అధికారులు పర్యటించి ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఏ విధంగా రూపకల్పన చేయాలని, ఈ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలు ఎంత వరకు అవసరమవుతాయి అందుకు సంబంధించిన డిజైన్లను త్వరితగతిన పరిశీలించి ప్రైవేట్ స్థలాలకు ఏ మేరకు పారితోషకం చెల్లించాలి,నిర్మాణపు పనులు మొదలైతే ట్రాఫిక్ని ఎటువైపు మళ్లించాలని అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ బృందం అధికారులు ఈ నెలలోనే రెండు సార్లు పర్యటించడంతో రైల్వే గేటు వద్ద వాహనదారులకు కష్టాలు తీరినట్లేనని భావించవచ్చు. అందుకు సంబంధించి రైల్వే వర్గాల సమాచారం మేరకు ఈ ఏడాది డిసెంబరు నాటికి టెండర్ల పనులు పూర్తి చేయాలని యోచిస్తుందని 2025 జనవరి నుండి నిర్మాణ పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

## కొండబిట్రగుంటలో ఎమ్మెల్యే చొరవతో పారువేట మండపానికి రోడ్డు నిర్మాణ పనులు

**బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన పారువేట మండపానికి పొలాల గుండా రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి పారువేట ఉత్సవం గత 40 సంవత్సరాల క్రిందట జరుగుతూ వుండేది. అయితే కాలక్రమేణ పారువేట మండపానికి వెళ్లే మార్గంలో రైతుల పొలాలు వుండటంతో వారితో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి చర్చించి ఆచార సంప్రదాయంగా వస్తున్న ఈ ఉత్సవాన్ని తిరిగి పునరుద్దరించేందుకు సహకరించాలని కోరారు. దాంతో రైతులు అంగీకరించడంతో ఎమ్మెల్యే తన సొంత నిధులతో పారువేట మండపం వెళ్లే మార్గంలో గ్రావెల్ రోడ్డు వేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రావి వెంకటేశ్వర్లు, వాకా మహేష్రెడ్డి, చల్లా శీనయ్య, వట్టూరు మాల్యాద్రి, రవి, సురేష్ తదితరులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఈ ఉత్సవానికి సహకరించిన రైతులకు, వారితో చర్చించి ఒప్పించి నిర్మాణ సహకరించిన ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి మందిరంలో లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారం



**బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణతో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చలంచర్ల సుబ్బారెడ్డి దంపతులు, బోలిరెడ్డి దంపతులు, మనోహర్ దంపతులు వ్యవహరించారు. మందిరంలో ఆర్యవైశ్య ప్రముఖులు నరసింహారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రూ. 20 వెల్ఫేర్ స్టాంపు రద్దు చేసేందత వరకు దీక్షలు ఆగవు



**కోవూరు, అక్టోబర్19 ప్రభాతవార్త** : ప్రతి పిటీషన్పై రూ. 20 వెల్ఫేర్ స్టాంపు వేయాలనడం సరికాదని నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుందరయ్య తెలిపారు. కోవూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదురుగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారంకు 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల అభిప్రాయాలను తెలుసుకో కుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. న్యాయవాదుల అభిప్రాయాలను ఈ నెల 21వ తేదిన అమరావతిలో జరిగే రాష్ట్ర బార్ కౌన్సిల్లో తెలుపుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గురువారం దీక్షలో న్యాయవాదులు జి. రాజశేఖర్, పి. వంశీకృష్ణ, సీహెచ్ త్రివిక్రమ్, హరీష్, సి. చంద్రమోహన్, స్టాలిన్బాబు, బాలకృష్ణ, సీహెచ్ రాజేష్ ఉన్నారు. వీరికి సంఘీభావంగా ఈసీ సభ్యులు పీవీవీ ప్రసాద్, జి. చంద్రశేఖర్నాయుడు, విద్యాధర్, సాయికుమార్, కె. మురళీ, ఎం. ప్రతాప్కుమార్, సునీల్కుమార్, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



**వరికుంటపాడు, అక్టోబర్ 19,ప్రభాతవార్త** : రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడకూడదు అనీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దు తున్నారనీ ఉదయగిరి మాజీ ఎఎంసి చైర్మన్ షేక్.అలీఅహ్మద్ అన్నారు.తూర్పు బోయమదుగుల సచివాలయ పరిధిలో సర్పంచ్ చల్లకొలుసు నాగరాజు,వైకాపా జిల్లా ఈసి మెంబర్ మాగంటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపు ను నిర్వహించారు.ప్రత్యేక వైద్యం బృందం ప్రజలకు వివిధ రకాల వైద్య పరిక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందనీ,పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రం లో కోట్లాది మంది ప్రజలకు వారి వారి గ్రామాలకే వెళ్ళి కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించిన ఘనత వైకాపా ప్రభుత్వం దే అనీ కొనియాడారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి, సోసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, చెన్నంపల్లి గ్రామ సర్పంచ్ యరమల ప్రభాకర్,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలానీ భాష ,వైకాపా మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు,మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి యర్రా ఓబయ్య,సర్పంచ్లు కుమ్మిత ప్రతాప్రెడ్డి ,పేర్నంపాటి పెద్ద మౌలాలి,నాయకుడు కుందూరు కొండ య్య,పంచాయతీ కార్యదర్శి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## రూ. 717.25కోట్లతో త్రీఫేస్ సరఫరా

### విద్యుత్శాఖ పంపిణీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు

**నెల్లూరు అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లాకు రూ.717.25కోట్లతో గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ను అందించనున్నట్లు విద్యుత్ శాఖ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు తెలిపారు. గురువారం రూరల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యుత్ భవన్లో నెల్లూరు నగర డివిజన్ విద్యుత్ ఉద్యోగులతో కె స ంతోషరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అన్ని డివిజన్లలో ఇప్పటికే త్రీఫేస్ పనులు ప్రారంభమైయ్యాయన్నారు. దీని ద్వారా ఇంతవరకు గుర్తించిన 492 వ్యవసాయ ఫీడర్లను వేరు చేసి ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేసి గ్రామాలకు త్రీఫేస్ను సరఫరా అందించనున్నట్లు, 33 కెవి ఓవర్లోడ్ 5 ఫీడర్లను గుర్తించి, కొత్తవి 5 ఫీడర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో త్రీఫేస్ వల్ల పారిశ్రామికాభివృద్ధి చెందుతుందన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమలకు త్రీఫేస్తో ఎంతో ఉపయోగకరమన్నారు. దీంతో గ్రామాల్లో సైతం పరిశ్రమలు నెలకొల్పవచ్చున్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను తెలుసుకోవడానికి డివిజన్ లెవల్లో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే మనుగడ సాధ్యమౌతుందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాల్లో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ పంపిణీ నష్టాలు ఎక్కువగా ఉన్న ఫీడర్లను గుర్తించి నష్టాలను తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినియోగదారులు ఫోను చేసినప్పుడు సమన్వయంతో సమాధానం చెప్పాలని సూచించారు. అనంతరం మినిబైపాస్ రోడ్డులో రామ్మూర్తినగర్లో ఉన్న సబ్స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె గురవయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, నెల్లూరు సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి విజయన్, ఎగ్జిక్యూటివ్ ఏ సోమశేఖర్రెడ్డి, బాలచంద్ర, శ్రీధర్, మధు, రాఘవేంద్ర, అకౌంట్స్ అధికారి విజేత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మేరిగ మురళీధర్ను కలిసిన సుబ్రహ్మణ్యంరెడ్డి



**నెల్లూరు టౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త** స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ శాసనమండలి ప్రభుత్వ విప్గా నియ మితులైన మేరిగ మురళీధర్ను ఓసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి గురువారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంరెడ్డి మురళీధర్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు ఇరువురి మధ్య కాసేపు ఆనందోత్సవాల చర్చ జరిగింది. 2019 ఎన్నికల ముందు పార్టీ ఇన్ఛార్జిగా మీరు చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం చెప్పినట్లుగా మీరు నడుచుకుంటూ ప్రతి ఎన్నికల్లోను వైఎస్సార్సీపీ గెలుపుకు మీరు చేసిన టువంటి కృషి, మీ త్యాగం గుర్తించి మీకు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్గా అవకాశం కల్పించారని సుబ్ర హ్మణ్యంరెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అదే విధంగా గూడూరు నియోజకవర్గ ప్రజలు అందరూ మిమ్మల్ని శాసనసభ్యులుగా, ఆ తర్వాత రాష్ట్ర మంత్రిగా చూడాలని అత్యధిక శాతం ఓటర్లు కోరుకుంటున్నాని ప్రజల కంక్షను మురళీధర్ ముందు ఉంచారు. ప్రజల అండ దండలు మీకు అధికంగా ఉన్నందున ఖచ్చితంగా మీరు ప్రజలు అనుకున్నట్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అవు తారని సుబ్రహ్మణ్యం రెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మృదుస్వభావి, వివాద రహితులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయులు, విశ్వసనీయతకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం, అందరి వాడిగా గూడూరు ప్రజల్లో మంచి పేరును మురళీధర్ తెచ్చుకున్నారని ఆయన అన్నారు.

## ఆక్వా రైతులకు రూ.1.50లు సబ్సిడీ వచ్చేలా చర్యలు



**కోవూరు,అక్టోబర్19 ప్రభాతవార్త :** అర్హత ఉన్న ఆక్వా రైతులందరికీ రూ. 1.50 లు కరెంటు బిల్లుల సబ్సిడీ వచ్చేలా చర్యలు తీసు కోవాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో గురువారం దీనికి సంబంధించి మత్స్యశాఖ , విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వీపీఆర్ కళ్యాణ మండపంలో జరిగిన రాజ్యసభ సభ్యులు, విజయసాయిరెడ్డి సమక్షంలో ఈ ఆక్వా రైతుల కరెంటు బిల్లుల విషయమై చర్చించడం జరిగిం దన్నారు. దీనికి సంబంధించి సంబంధిత మత్స్యశాఖ , విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేకంగా ఈ విష యంలో చొరవ తీసుకుని ప్రభుత్వం ద్వారా వచ్చే 1.50 రూపాయల కరెంటు బిల్లుల సబినసడీ అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఇందుకూరుపేట కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, విడవలూరు జెడ్పీటీసీ టి. లక్ష్మయ్య, ప్రభాకర్రెడ్డి,,మత్స్యశాఖఅధికారు నాగేశ్వరరావు,కోవూరు డివిజన్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విజయకుమార్రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర్లు, సునీల్కుమార్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## అనాధశ్రమం ప్రారంబించిన సర్పంచ్ బాగ్యలక్ష్మీ



**బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో సర్పంచ్ లఘంతోటి భాగ్యలక్ష్మీ ఆశాదీప్ అనాధశ్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎంతోమంది అనాధ లకు,వృద్దులకు, అభాగ్యులకు ఇటువంటి ఆశ్రమం ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. ఆనాధలకు ఆశ్రమాన్ని కల్పించాలన్న మంచి సంకల్పం రావడం అభినందనీ యమని అన్నారు. రేబాల గ్రామంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులు బత్తల శేషాద్రికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నాయకులు లఘంతోటి మస్తానయ్య, సచివాలయ కన్వీనర్ హరిప్రసాద్రెడ్డి, కుండా విజయ్కుమార్రెడ్డి, శివకుమార్, సురేంద్ర, జానకయ్య, రక్షణసైన్య ప్రార్దన మందిరం పాస్టర్జాన్శామ్యూల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటికే అన్ని ప్రభుత్వ పథకాలు



**కోవూరు,అక్టోబర్19 ప్రభాతవార్త** : వైసీపీ ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందజే స్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బాబురెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పడుగుపాడు రెండవ సచివాలయం ప్రాంతంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా, వైద్య రంగంపై ఆశించిన మేర దృష్టి పెట్టిన దాఖ లాలు లేవన్నారు. దివంగత నేత రాజశేఖర్రెడ్డి ఆరోగ్యశ్రీ, 108 పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు అందించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో 105 రకాల మందులు పంపిణీ చేయడమే కాకుండా అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆ స్పత్రుల్లో మెరుగైన చికిత్స కూడా అందిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఏ ముఖ్యమంత్రి వస్తే సుస్థిర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయో ఒకసారి బేరీజు వేసుకోవాలన్నారు. ఈ రాష్టా నికి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్రెడ్డిని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని పథ కాలు కేవలం మన రాష్ట్రంలోనే ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. పాదయాత్రలో చెప్పిన విధంగా హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, డీఎల్డీఏ డైరెక్టర్ దినేష్రెడ్డి, ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. అనంతరం వైఎస్సార్ కంటి వెలుగు కింద 10 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బాబురావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, శ్రీనివాసులు, సతీష్, వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**కోవూరు,అక్టోబర్19 ప్రభాతవార్త** : అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు క్ర మం తప్పకుండా ప్రభుత్వం అందించే బలవర్థకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని రాష్ట్ర వ్య వసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బ బురెడ్డి అన్నారు. పడుగుపాడులోని రెండవ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ శిబిరాన్ని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గర్భవతులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలోపె ట్టుకుని వైఎ స్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కిట్ల ను వారింటికే పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ పో ష ణ కిట్లలో బలవర్థకమైన పోషకాహారాలు ఉన్నాయని, ఇవి తీసుకుంటే రక్తహీనత కూఆ పూర్తిగా తగ్గేం దుకు అవకాశం ఉం టుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో తక్కువఖర్చుతోచేసిన పోషకాహారాలను ప్రజాప్రతి నిధులు, అధికారులు రుచిచూశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## కార్యదర్శులకు జాయింట్ సబ్రిజస్ట్రార్ హోదా

**వలేటివారిపాలెం అక్టోబరు 19,ప్రభాతవార్త** కయవి క్రయాల రిజిస్ట్రేషన్ సేవా కార్యక్రమాల నిర్వహణ ఇక నుంచి సచివాలయాల నుంచి నిర్వహించనున్నారు.ఇందు నిమిత్తం సచివాలయ కార్యదర్శులకు జాయింట్ సబ్రిజిస్ట్రార్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదలచేసింది.దీంతో ఈ సేవాకార క్రమాలు ప్రజల ముంగిటకు విస్తరించనున్నాయి.అయితే ఈ సేవలు దశలవారీ రాష్ట్రమంతటా విస్తరించనున్నారు.ఇప్పటికే తొలి దశలో 51,మలిదశలో 1500సచివాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలుచేశారు. తాజాగా మరో 2526సచివాలయాల్లో ఈ సేవలు అమలుకు ప్రభుత్వం అనుమతించింది. దీంతో కార్యదర్శులపై పనిబారం అదికముకానుందని పోలినేనిపాలెం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు.అయినా ప్రభుత్వ అప్పగించిన బాధ్యతలను తు చ తప్పకుండా అమలుకు సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,అక్టోబర్19 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు రెండవ సచివాలయంలో జరుగుతున్న శిబిరాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాల్లో కంటి వైద్య పరీక్షలకు ఎక్కువమంది రోగు లు వస్తున్నారని, దీనికి సంబంధించి ఆప్తమాలజిస్ట్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించి ఎవరైనా ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రికి పంపేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆప్తమాలజిస్ట్తో కంటి వైద్యశిబిరానికి సంబంధించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి ఉన్నారు.

## సమాజ సేవ కార్యక్రమాల్లో పాల్గొనే వారు వాలంటీర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** రెడ్క్రాస్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనే వారు వాలంటీర్లుగా తమ పేర్లు నమోదు చేసుకో వాలని రెడ్క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు డి.రవిప్రకాష్, జిల్లా రెడ్క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్నాయుడు, కావలి రెడ్క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డిలు కోరారు. కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో వన్ మిలియన్ వాలంటీర్స్ నమోదు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచనల మేరకు రాష్ట్ర రెడ్క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశ్వనికుమార్లు పది లక్షల మంది నూతన వాలంటీర్ల నమోదు కార్యక్రమం చేపట్టారన్నారు. రెడ్క్రాస్ వాలంటీర్గా స్వచ్ఛంద సేవ చేయదలిచిన వారు గూగుల్ ప్లేస్టోర్ నుండి ఏపి రెడ్క్రాస్ యాప్ని డౌన్లోడ్ చేసుకొని అందులో తమ పేరు, ఇతర వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. 8 నుండి 12వ తరగతి లోపు విద్యార్థులు జూనియర్ రెడ్క్రాస్లోను, డిగ్రీ, ఆపై చదివే విద్యార్థులు యూత్ రెడ్క్రాస్లోను, విద్యార్థులు కాని 15 నుండి 40 సంవత్సరాల లోపు వయసు గల వారు రక్తదానం, విపత్తుల సమయాలలో సహాయత, వైద్య శిబిరాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్రాథమిక చికిత్స శిక్షణ తదితర ఆసక్తి గల విభాగాలలో వాలంటీర్లుగా చేరాలని వివరించారు. ఇతర వివరాలకు రెడ్క్రాస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ కళాశాల పరిపాలనాధికారి రమేష్బాబు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బధిత కుటుంబానికి రూ.25 వేలు నగదు పంపిణీ



**కోవూరు,అక్టోబర్19 ప్రభా తవార్త :** కోవూరులోని కోన మ్మతోటలో బుధవారం జరి గిన అగ్ని ప్రమాదంలో సజ్జా రాజేశ్వరి అనే వృద్దురాలు మృతిచెందడం విధితమే. ఈ విషయం తెలుసుకున్న కో వూరు ఎమ్మెల్యే ప్రసన్నకు మార్రెడ్డి తన తండ్రి నల్ల పరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారి టబుల్ ట్రస్టు ద్వారా ఆ కుటుంబానికి రూ. 25 వేలు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు కోవూ రులోని ప్రభుత్వ ఆస్పత్రిలో రాజేశ్వరి కుమారుడు ఆనంద్కు ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రజాప్రతినిధులు తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి నిరంజన్బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సచివాలయ కన్వీనర్ ప్రసాద్లు ఉన్నారు.

## ఓబీసీ రాష్ట్ర కమిటీలో కుడుముల గిరికుమార్ గౌడ్



**నెల్లూరు అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ కమిటిలో నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన కుడుముల గిరికుమార్ గౌడ్ని ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియమిం చి నట్టు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపిశ్రీనివాస్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం నుండి గురువారం వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుడుముల గిరికుమార్ గౌడ్ గతంలో విద్యార్థి దశలో 1995లో ఏబివిపిలో విఆర్ కళాశాల కార్యదర్శిగా, బీజేపీ గీత సెల్ కన్వీనర్గా, ఉమ్మడి నెల్లూరు జిల్లా బీజేపీ కార్యదర్శిగా, రెండు దఫాలు జిల్లా కార్యదర్శిగా, మీడి యా జిల్లా ఇన్చార్జ్గా కష్టపడి పనిచేసినందుకు రాష్ట్ర నాయకుడు రొంగాల గుర్తించి ఈ పదవిని అందచేయడం జరిగింది. ఈ సంద ర్భంగా గిరికుమార్గౌడ్ రొంగల గోపిశ్రీనివాస్కి, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండపల్లి భరత్కుమార్ యాదవ్కి, శీపారెడ్డి వంశీధర్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యూనియన్ బ్యాంకువారి మెగా ఔట్రీచ్ క్యాంపెయిన్



**బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సెయింట్ మెర్రీస్ కాలేజిలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బుచ్చిరెడ్డిపాళెం శాఖ వారు నెల్లూరు రీజనల్ ఆఫీస్ వారి ఆద్వర్యంలో ప్రాజక్టు పవర్ కింద మెగా ఔటరీచ్ క్యాంపెయిన్ నిర్వహించారు. సెల్ఫ్హెల్ప్గ్రూప్స్కి ఇచ్చేలోన్ ప్రోడక్ట్స్ గురించి బ్యాంకు ఉన్నతాధికారులు వివరించారు. యూనియన్ బ్యాంకు సెంట్రల్ ఆఫీస్ (ముంబాయి) చెందిన గ్యాన్ రంజన్ సారంగి,జనరల్ మేనేజర్ పొదుపు గ్రూప్ సభ్యులకు కోటి రూపాయల చెక్కును అందజేశారు. రుణగ్రహీతలకు రుణ మంజూరు పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో నెల్లూరు రీజనల్ మేనేజర్ కిల్లి జోగారావు, ఎస్హెచ్జి సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు.ఈకార్యక్రమంలో డిప్యూటి రీజనల్ మేనేజర్స్ శివ శంకర్, వేణుగోపాల్, ఇతర రీజనల్ సిబ్బంది, బుచ్చిరెడ్డిపాళెం బ్రాంచ్ మేనేజర్ వరప్రసాద్, దామరమడుగు మేనేజర్ మనోజ్రావు, రాజుపాళెం మేనేజర్ ప్రవీణ్, యల్లాయపాళెం మేనేజర్ దన్హర్ష, హరినాదపురం మేనేజర్ వాసు,చిన్నబజార్ మేనేజర్ రసూల్భాషా, బుచ్చిరెడ్డిపాళెం బ్రాంచ్ సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## శనగల విత్తలనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొండి

**వరికుంటపాడు,అక్టోబర్ 19,ప్రభాతవార్త :** రబీ సీజన్లో శనగ పంటను సాగుచేసుకునే రైతులు ప్రభుత్వం సబ్సిడి పై అందించే విత్తనాల కొరకు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకొవాలనీ మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ అన్నారు.మండలంలోని విరువూరు ఆర్బికె లో శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 1200 ఎకరాలకు పైగా శనగ పంటను సాగు చేసే రైతులు ఉన్నారనీ,వారందరూ కూడా ప్రభుత్వం ఈ సంవత్సరం 40 శాతం సబ్సిడి తో విత్తనాలను అందిస్తుందనీ,కాబట్టి ఆ రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకొవాలన్నారు.20 కెజిల జెజి -11 ఎర్ర శనగలు బ్యాగ్ పూర్తి ధర 1620 రూపాయలు కాగా,ప్రభుత్వం 40 శాతం సబ్సిడి తో 972 రూపాయలకు అందిస్తుందన్నారు.అలాగే 20 కెజి ల తెల్ల శనగలు కెవికె -2 రకం బ్యాగ్ ధర 2810 రూపాయలు కాగా 40 శాతం సబ్సిడి తో 1686 రూపాలయలకు అందిస్తామనీ తెలిపారు.కాబట్టి విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ జెరాక్స్,పట్టాదారు పాస్బుక్ జెరాక్స్లతో రైతు భరోసా కేంద్రాలలో విఎఎ ల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకొవానీ తెలిపారు.ఈ కార్యక్రమములో విఎఎ శారద ,రైతులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం



**బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల చెరువు సమీపంలో గురు వారం తృటిలో రోడ్డు ప్రమాదం తప్పింది. నెల్లూరు నుండి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇన్నోవాలో కావలి వైపు వెళ్తున్న ప్రయాణికులను వెనుక వైపు నుండి లారీ ఢీకొనడంతో ఇన్నోవా డ్రై వర్ సమయస్ఫూర్తితో ప్రమాదాన్ని తప్పించడంతో అందులో ప్రయాణిస్తున్న వారు ఊపిరిపీల్చుకు న్నారు.ఈసంఘటన వల్ల ట్రాఫిక్ నిలిచిపోవ డం తో విషయం తెలుసుకున్న బిట్రగుంట ఎస్ఐ శేఖర్ తన సిబ్బందితో ట్రాఫిక్ను క్రమ బద్దీకరించారు.

## స్కందమాతగా శ్రీ మానసాదేవి



**వరికుంటపాడు,అక్టోబర్ 19,ప్రభాతవార్త :** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, చల్లావంశస్థుల ఆరాధ్యదైవం శ్రీ మానసాదేవి అమ్మవారు గురువారం స్కందమాత గా విశేష పూజలందుకున్నారు.దసరా ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అమ్మవారి స్కంద మాతగా అలంకరించి , ఉదయం నుండి కుంకుమార్చన,ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మహా నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు.మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అశీస్సులు పొందారు.ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతో ,విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## శ్రీ గాయత్రిదేవి గా నాగారాపమ్మ అమ్మవారు

**వరికుంటపాడు,అక్టోబర్ 19,ప్రభాతవార్త :** శరన్నవరాత్రులు సందర్భంగా స్థానిక వరికుంటపాడు లో ఉన్న శ్రీ నాగారపమ్మ అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,పసుపు కుంకుమ ,కాయకర్పూరం ,నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.దసరా ఉత్సవాలలో అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో అమ్మవారి విశిష్టతను తెలిపుతూ మహిళలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.ఆలయాన్ని వివిధ రకాల పూలతో,విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## శ్రీ సరస్వతి అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్న వరాత్రులు సాంప్రదాయబద్ధంగా సాగుతున్నాయి. బుధవారం అమ్మ వారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారు గురువారం శ్రీ సరస్వతిఅలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ కార్యక్రమానికి మెంటా సంజీవయ్య శెట్టి కుమారుడు మెంటా రమేష్‌బాబు, లక్ష్మీకుమారి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్‌బాబు, అనిల్‌కుమార్, నవీన్, మెంటా రమేష్, ఒగ్గు హరి, భక్తులు ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రాత: కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బ రామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు. గురువారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బజార్ సెంటర్ నుంచి సాంప్రదాయ బద్ధంగా కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాల తో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా జంగం వీధి, పూలతోట వీధి గ్రామస్తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ప్రసాద్ భక్తులు ఉన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మీ దేవి



**రావూరు, అక్టోబరు19ప్రబాతవార్త** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు వాగు వద్ద వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో వెలసి వున్న శ్రీ మహాలక్ష్మీ దేవి శరన్న వరాత్రోత్సవాలలో ఐదవ రోజైన గురువారంశ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆల యంలో అమ్మవారి మూలమూర్తికిఅభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, లలితాసహస్త్రనామ పారయణ,పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## శ్రీ గాయత్రీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి



**రాపూరు,అక్టోబరు19ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో వున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగాఐదవ రోజైన గురువారం శ్రీ గాయత్రీ దేవి అలంకారం నిర్వహించా రు. ఉదయం అమ్మవారి ఆలయంలో శ్రీ సూక్త అభిషే కం, శ్రీ వాసవీ అష్టోత్తర సహస్త్రనామార్చన, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణం నిర్వహించారు. సాయంత్రం అర్యవైశ్య మహిళా మండలి అధ్వర్యంలో బోమ్మల కోలువులో పూజలు, కుంకుమార్చన, లలితా సహస్త్రనామ పారాయణ నిర్వహించిభక్తులకు తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. శ్రీ గాయత్రీ దేవి అలంకారం కార్యక్రమాలకు ఉయయకర్తలుగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముచ్చేలి మణి కుమార్,నాగమణి వారి కుమారులు శ్రావణ్ కుమార్,నితిన్ కుమార్‌లు, మంజూలూరు నాగరాజు,హైమావతి దంపతులు వారి పిల్లలు వాసన్,బింధులు వ్యవహరించారు.

## శివాలయంలో 'లలితా త్రిపుర సుందరీ దేవి 'అలంకారాన్ని దర్శించుకున్న భక్తులు



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ దుర్గాభ్రమరాంబ మల్లేశ్వర స్వామి (కావలి శివాలయం) ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారాన్ని భక్తులు దర్శించితరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక హోమ పూజలు జరి గాయి. ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చ కులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## భవానీ అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మీమ్మ అమ్మవారు



**బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని కాశీపా ళెంలో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో జరుగు తున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు భక్తులకు భవానీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. మూలవి విరాట్ అమ్మవారికి బంగారుచీర అలంకరణ, సహస్రదీ పాలం కరణసేవ, భక్తులు దీపాలు వెలిగించి అమ్మవారిని ఊయలలో ఊపి పరవశించారు. ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా పెంద్యాల నాగసుభాష్ చంద్ర,ఉమాదేవి, కుమారుడు లక్ష్మీక్రాంత్ వ్యవహరించారు.ప్రత్యేకంగా పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమాలను ఆలయ అధ్యక్షులు బండారు వేణు గోపాల్, కార్యదర్శులు సరాబు వెంకటనాగేశ్వరరావు, అమ ర్తలూరు రాజా రమేష్ వ్యవహరించారు.కమీటి సభ్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

## పశుసంవర్ధక పాలిటెక్నిక్ విధ్యార్ధులచే పశువైద్య్ శిభిరాలు



**గిలకపాడు(రాపూరు),అక్టోబరు19ప్రభాతవార్త** శ్రీ వెంకటేశ్వరా పశుసంవర్ధక శాఖ పాలిటెక్నిక్ కళాశాల రాపూరు విద్యార్థులచే గురువారం మండలంలోని గిలకపాడు గ్రామంలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. 2021 సంవత్సరం విద్యార్ధులకు ఇంటర్న్‌షిప్‌లోబాగంగా ఎన్.ఎస్.ఎస్ క్యాంపులో బాగంగా ఈ నెల 25 వ తేది వరకు ఈ శిభిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఇందిర తెలిపారు. ఈ క్యాంపు సందర్భంగా గ్రామంలోని పశువులకు పునరుత్పత్తికి సంబందిత, శస్త్ర చికిత్సలతోపాటు వివిధ జబ్బులకు చికిత్సలను ఆందజేశారు.వైద్య శిభిరంతో పాటు మన దేశం మన మట్టి కార్యక్రమంలో బాగంగా గ్రామంలో చెత్తను సేకరించారు. ప్రతి ఒక్కరు ఖాధి వస్త్రాలను దరించాలని గ్రామస్తులను విద్యార్ధులు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ఇందిర, ఆద్యాపకులు ఢాక్టర్ శ్రీహరి, డాక్టర్ సుప్రజ,డాక్టర్ రాజేష్, సిబ్బంది విశాలి, గురవయ్య, పవన్ కుమార్, సుబ్బరాయుడు,చెంచురావు తదితరులున్నారు.

## ఎందరో మహానుభావుల పోరాటా పలితమే దేశానికి స్వాతంత్రం



**రాపూరు,అక్టోబరు 19ప్రబాతవార్త** ఎంతో మంది మహానుభావులు పోరాటం చేసిన పలితమే నేడు మనము అనుభవిస్తున్న స్వాతంత్రం అని రాపూరు గ్రంధాలయ అధికారిణి జె. ధనమ్మ తెలిపారు. గ్రంధాలయంలో విద్యార్ధులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణాతరగతులలో బాగంగా గ్రంధాలయానికి వచ్చిన విద్యార్ధులచే ఆమె స్వతంత్ర సమరయోదుల జివిత గాధల పుస్తకాలనుచదివి, వినిపించారు. ఎంతో మంది త్యాగాల పలితంగా మనకు బ్రిటీషు వారి నుండి స్వాతంత్రం వచ్చినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు చదువుతో పాటు దేశం పట్ల భక్తి భావాలను పెంపోందించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు బిట్ 1 సచివాలయం కన్వినర్ దమ్మాయి రమణయ్య, గ్రంధాలయ సహాయకుడు వెంకేటశ్వర్లు తదితరులున్నారు.

## జనసేన బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**రాపూరు,అక్టోబరు19ప్రభాతవార్త** జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని జనసే పార్టీ వెంకటగిరినియోజకవర్గం సీనియర్ నాయుడు, శ్రీ కృష్ణ దేవరాయ కాపు సేవా సంఘం ఆధ్యక్షుడు తోట క్రిష్ణయ్య కోరారు. గురువారం రాపూరులోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో రాపూరు మండల జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో క్రిష్ణయ్య మాట్లాడుతూ పార్టీ ఆధ్యక్షుడు కె. పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకుజనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలో తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీలుఉమ్మడిగా మండలాల వారిగా, నియోజకవర్గం వారిగా ఉమ్మడి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త ఆధికార వైసిపి దురాగతాలను ప్రజలలోకి తీసుకువెల్లి జనసేన పార్టీకి ఓట్లు వేసేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. పార్టీ ఆధ్యక్షుని నిర్ణయం మేరకు నియోజకవర్గంలో పోటీ వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వీర మహిళానాయకురాలు కొండాపురం కస్తూరి,జిల్లా కార్యదర్శి చమ్మండి రాధమ్మ, సంయుక్త కార్యదర్శి అరవ రాజేష్, పార్టీనాయకులు కందల తిరిపాలు, పసుపులేటి తులసీ దాస్, బెల్లంకోండ అంకయ్య, పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు వున్నారు.

## సజ్జలను సత్కరించిన షేక్ మునీర్‌జాన్



**కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త** ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌టిఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్‌జాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సజ్జల రామకృష్ణారెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన నూతనంగా ఎంపికైన జిల్లా వైఎస్ఆర్‌టిఎఫ్ కమిటీని అభినందించారు. టీచర్ల విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రఘురామిరెడ్డి,వేణుగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బృందావనంలో మోహిని పల్లకీ ఉత్సవం



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి పట్టణం బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని గురువారం మోహిని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాన్ని భక్తులు దర్శించుకొని తరించారు. ఉదయం మోహిని పల్లకీ ఉత్సవం, సాయంత్రం లక్ష్మికాసుల మాల ఉత్సవం, రాత్రి గరుడ వాహనం ఉత్సవాలు జరిగాయి. బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక కమిటీ చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఉపాధ్యక్షులు రాజా రమణయ్య, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), బచ్చు వీరాస్వామి, బాలాజీ హైరర్స్ బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, బచ్చు ఏడుకొండలు, అమరా నాగేశ్వరరావు, తదితరులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.




## జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే



**ఆత్మకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త :** ప్రజాసంకల్ప యాత్రలో రాష్ట్రమంతా పర్యటించిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పెట్టిన నవరత్నాల పథకాలు ఇచ్చిన హామీలన్ని నెరవే రుస్తూ ముందుకు సాగుతున్నారని అందులో భాగంగా రజకులు, దర్జీలు, నాయీబ్రాహ్మణుల ఆర్థిక అభ్యున్న తి కోసం అందజేస్తున్న జగనన్న చేదోడు 4వ విడత అందజేసి వారికి అండగా నిలిచారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం కింద రజకులు, , నాయీబ్రాహ్మణులు, దర్జీలకు వారిని ఆర్థికంగా అందుకునే లక్ష్యంతో గత మూడు విడతల్లో మన జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 16,563మంది లబ్ధిదారులకు అందచేయగా, 2వ విడతలో 16,014 మందికి, 3వ విడతలో 18,522మంది లబ్ధిదారులకు చేదోడు పథకం ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా 4వ విడత కింద 18,090మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 వేల వంతున 18.09కోట్ల ను విడుదల చేశారన్నారు. ఇందులో ఆత్మకూరు నియోజకవర్గంలో 603రజ కులు, 153నాయీబ్రాహ్మణులు , 1263దర్జీజు మొత్తం 2019మంది లబ్ధిదారులకు 2.02కోట్ల నిధులను అందజేశారన్నారు. ఆయా వృత్తులు చేసుకునే వారికి పెట్టుబడి కింద కావాల్సిన నగదును అధిక వడ్డీలకు బయట వ్యక్తుల వద్ద తెచ్చుకొని ఇబ్బందులు పడకుండా ప్రతి సంవత్సరం 10వేల వంతున 5సంవత్స రాలపాటు 50వేల రూపాయలు అందజేయనున్నారని దీని ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికభారం తగ్గి అభ్యున్నతిలోకి వస్తారన్నారు. అందరిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరిని ప్రోత్స హిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహంతో ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకొని పేదరిక నిర్మూలనపై యుద్ధం చేస్తున్న ముఖ్యమంత్రికి తోడుగా నిలవాలన్నారు.

## శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ధనలక్ష్మి అలంకారం



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి పట్టణ శ్రీ లక్ష్మీకాంతస్వామి ఆలయం (విష్ణాలయం) ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం ధనలక్ష్మి అలంకారాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అనువంశిక అర్చకులు నారాయణం రామాచార్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## రాజరాజేశ్వరి ఆలంకారంలో అన్నపూర్ణాదేవి



**వింజమూరు, అక్టోబర్19, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్న పూర్ణాదేవి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శివాలయంలో ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు , రుద్రాభిషేకం నిర్వహించారు. ఉభయ దా తలుగా గని చినకోటిలింగంనాయుడు-రమణమ్మలు, గని కోటేశ్వరరావ్-శోభలు, గని ధృవకుమార్-అవంతి, గని శివ కుమార్-సౌజన్య లు వ్యవహరించారు. కార్యక్రమాలను అర్చకులు ఫణికుమార్, సత్యనారాయణశర్మ, సుబ్ర హ్మ ణ్యంశర్మ , నర్సింహాచార్యులు నిర్వహించారు. ఆలయ ఇఒ మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై శ్రీవెంకటేశ్వరుడు





**వింజమూరు, అక్టోబర్19, ప్రభాతవార్త :** వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకొని దసరా సంబరాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఉభయకర్తలుగా కొండా గరుడయ్య, రామచంద్రయ్య, కొండా చలమయ్య కుటుంబ సభ్యులు వెంకటరామయ్య, కృష్ణయ్య కుమారులు, కోడళ్ళు, కొండా వెంకటేశ్వర్లు -వీరకుమారి, కొండా రమణాజీ-సుభద్రాదేవి, కొండా వెంకటప్రసాద్-ఉషా పద్మ, కొండా శ్రీనివాసులు-వాసవి, కొండా వెంక టేశ్వర్లు-పార్వతి, కొండా వెంకటేశ్వర్లుబాబు- సుధారాణి, కొండా రామచంద్రరావ్-సౌజన్య, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఉదయాన్నే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.స్వామివారికి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొండా కుటుంబ సభ్యులు ఉభయాన్ని పాతబస్టాండ్ సెంటర్ నుండి మేళతాళాలు, బాణాసంచా మోతల మధ్య, కోలాటాలతో , డిజె సౌండ్‌లతో ఆలయానికి చేరుకున్నారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ధర్మకర్తలు కాసా రవీంద్రారెడ్డి, కాసా రఘునాథరెడ్డిలు పర్యవేక్షించారు. అర్చకులు తిరుమలాచార్యులు, యుగంధరాచార్యులు, కుమారాచార్యుల పూజలు నిర్వహించారు.

## శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి రైల్వే స్టేషన్ సమీపంలోని భవానీపురంలో వేంచేసియున్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో గురువారం దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం లో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధ్యక్షులు పల్లపు మోహన్, సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.